# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 09-02-2026** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **పాఠ్యపుస్తకాలకు మించిన అభ్యాసాన్ని, నైపుణ్యాలను పొందడానికి పరిశ్రమ నిపుణులతో అనుసంధానం కావాలని విద్యార్థులకు సూచించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.**

2. **సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**

3. **బర్డ్ ఫ్లూను పూర్తిగా నియంత్రణలోకి తీసుకొస్తున్నామని స్పష్టం చేసిన మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.**

4. **రాష్ట్ర రాజముద్రతో పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.**

===========================

పరీక్షా పే చర్చ 9వ సంచిక కింద విడుదలైన 2వ భాగంలో తమిళనాడు, ఛత్తీస్ ఘడ్, గుజరాత్, అస్సాం రాష్ట్రాలకు చెందిన విద్యార్థులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు సంభాషించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళనను ఎలా అధిగమించాలనే విషయంపై ప్రధానమంత్రి పలు సూచనలు చేశారు. చిన్న ప్రారంభాల నుండే పెద్ద ఆలోచనలు ఉద్భవిస్తాయని అన్నారు. చిన్న చిన్న అంకుర సంస్థలతో విద్యార్థులు వ్యవస్థాపక ప్రయాణాన్ని ప్రారంభించాలని సూచించారు. పాఠ్యపుస్తకాలకు మించిన అభ్యాసాన్ని, నైపుణ్యాలను పొందడానికి పరిశ్రమ నిపుణులతో అనుసంధానం కావాలని ప్రధానమంత్రి సూచిస్తూ,

వాయిస్ 36సెకన్లు

---------------------------

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం ఈ రోజు జరుగుతోంది. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు దృశ్య మాధ్యమం విధానంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి-జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన ప్రణాళికల అమలు వంటి అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, గత 19 నెలల్లో రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో సమీక్షించుకోవాలని సూచించారు. నూతన సాంకేతికతకు

అనుగుణంగా పరిపాలనా పరంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్ 29 సెకన్లు

---------------------------

ఏవియన్ ఇన్ఫ్లుయెంజా –బర్డ్ ఫ్లూను పూర్తిగా నియంత్రణలోకి తీసుకొస్తున్నామని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయోగశాలలో నమూనాల పరిశీలన అనంతరం అన్నమయ్య జిల్లా సోదం మండలం గ్రామాల్లో వ్యాధి అధికారికంగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. నిర్ధారణ అయిన వెంటనే ప్రభావిత ప్రాంతాల్లో ప్రతిస్పందన బృందాలతో నివారణ చర్యలు చేపట్టామని రైతులు, సిబ్బందికి వ్యాధి నియంత్రణ చర్యలుపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కోళ్ల పెంపకందారులు జాగ్రత్తలు పాటించాలని, అసాధారణ పక్షి మరణాలు ప్రజలు గమనిస్తే వెంటనే పశువైద్య అధికారులకు తెలియజేయాలని మంత్రి కోరారు.

---------------------------

నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకుంటున్నామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరు నగరంలో మురుగునీటి కాలువల ఆధునీకరణ కోసం 50 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. నగరంలోని 60 ప్రాంతాలలో తాగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్..30 ..సెకన్లు

---------------------------

రాష్ట్ర రాజముద్రతో పాసుపుస్తకాలను ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం శిరగారపల్లిలో నిర్వహించిన "మీ భూమి మీ హక్కు కార్యక్రమం"లో భాగంగా 176 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను మంత్రి నిన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్..30.. సెకన్లు

---------------------------

విజయవాడలోని గుణదల మేరీ మాత ఉత్సవాలు ఈరోజు నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేక ప్రార్థనలు, దివ్య బలిపూజతో ఉత్సవాలకు మత పెద్దలు అంకురార్పణ చేశారు. ఈరోజు నుంచి మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనావేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసు బందోబస్తుతో పాటు, ట్రాఫిక్ మళ్ళింపులు చేపట్టామని విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. గుణదల కొండకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు తెలిపారు.

---------------------------

కర్ణాటకలో జరిగిన రహదారి ప్రమాదంలో రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లాకు చెందిన ముగ్గురు మృతి

చెందడంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కర్ణాటకలోని కోలార్ జిల్లా శ్రీనివాసపురం సమీపంలో నిన్న వ్యవసాయ పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా, వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ముగ్గురు మృతి చెందడం బాధాకరమని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు.

---------------------------

దేశవ్యాప్తంగా తీర ప్రాంత ప్రజలకు దేశ రక్షణకు సంబంధించిన అంశాలను వివరిస్తూ సి.ఐ.ఎస్.ఎఫ్ వందేమాతరం సైక్లోథాన్-2026 కార్యక్రమం నిర్వహిస్తున్నామని కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సి.ఐ.ఎస్.ఎఫ్- డిప్యూటీ కమాండెంట్ ప్రీషబ్ తెలిపారు. వందేమాతరం గీత రచనకు 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ఆధ్వర్యంలో చేపట్టిన వందే మాతరం సైక్లోథాన్ కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన సైకిల్ ర్యాలీలో సి.ఐ.ఎస్.ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ప్రీషబ్ ఈ రోజు పాత్రికేయులతో మాట్లాడుతూ, ఈ సైకిల్ ర్యాలీ 9 రాష్ట్రాల మీదుగా 6,500 కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ ఈ నెల 22న కేరళలోని కొచ్చి నగరానికి చేరుకుంటామని తెలిపారు.

---------------------------

శ్రీశైలం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో తొలి రోజైన నిన్న సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ధ్వజారోహణలో భాగంగా ధ్వజపటాన్ని ఉత్సవాల నిర్వాహకుడైన చండీశ్వరుని సమక్షంలో ధ్వజస్తంభం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చి ధ్వజపట ఆవిష్కరణ నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్లకు ఈ రోజు బృంగివాహన సేవ నిర్వహిస్తారు.

---------------------------

సమాజంలో వెట్టి చాకిరి నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజబాబు అన్నారు. వెట్టి చాకిరి నిర్మూలన చట్టం అమలులోనికి వచ్చి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కార్మిక శాఖ, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఒంగోలులో ఈరోజు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ వెట్టి చాకిరి నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెట్టి చాకిరి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ, ప్రజలు వెట్టి చాకిరి నిర్మూలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి పొందిన వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోందని కలెక్టరు వివరించారు.

======================